Registered No. M-1977.

# కర్నూలు జిల్లా గెజెట్

## ఎక్స్ట్రార్డినరి

అధికారము వలన ప్రచురించబడినది

నెం. 4] కర్నూలు: మంగళవారము, 22 జూలై, 2014.

## నోటిఫికేషన్

### కర్నూలు నగరపాలక సంస్థ, కర్నూలు.

**మునగాలపాడు, మామిదాలపాడు మరియు స్టాంటాన్‌పురం ఏరియాల యందు ఆస్తి వన్ను మదింపు 01-04-2014 నుండి అమలులోకి వచ్చు చదరపు మీటరు జోనల్ రేట్ల తుది ప్రకటన**

హైదరాబాదు మునిసిపల్ కార్పోరేషన్ చట్టము 1955 సం॥ నందలి సెక్షన్ 218 మరియు 220 (1) ననుసరించి మరియు ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కర్పొరేషన్ ఆస్తిపన్ను విధింపు రూల్స్ 1990వ సం॥ నందలి రూల్ 7 (5) ననుసరించి విడుదల చేయబడిన జి.వో.ఎం.యస్.నెం. 88 యం.ఎ. మరియు యు.డి. డిపార్టుమెంటు, తేది : 05-03-2011 మరియు జి.వో.ఎం.యస్.నెం. 117 యం.ఎ. మరియు యు.డి. డిపార్టుమెంటు, తేది : 30-03-2011 ప్రకారము సంవత్సర వారి అద్దెననుసరించి జోన్‌లందలి ప్రతి క్యాటగిరీ నందలి భవనములకు ప్లింత్ ఏరియా ప్రకారం చదరపు మీటరు ఒకటికి ఆస్తిపన్ను విధించుటకు కమీషనరు గారికి అధికారం కలదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వము ఉత్తర్వు నెం. 56 యం.ఎ., & యు.డి. డిపార్టుమెంటు, తేది : 12-02-2014 ద్వారా గ్రామ పంచాయితీలైన 1. మునగాలపాడు 2. మామిదాల పాడు మరియు 3. స్టాంటాన్‌పురం ఏరియాలను కర్నూలు నగరపాలక సంస్థలో విలీనము చేయడం జరిగినది. క్రొత్తగా విలీనం అయిన ప్రాంతముల యందు జోనుల వారిగా భవన నిర్మాణము, నెలసరి / సంవత్సరిక అద్దె విలువ ఆధారముగా నిర్ణయించిన ఆస్తిపన్ను రేట్ల వివరముల యొక్క ముసాయిదా నోటిఫికేషన్ పై అన్ని వర్గాల ప్రజల నుండి వచ్చిన అభ్యంతరములు / సలహాలు పరిగణలోనికి తీసుకొని సవరించిన తుది నోటిఫికేషన్ ఇందు వెంట ప్రచురించడమైనది. సదరు జోన్‌లలో నిర్ణయించిన ఆస్తి పన్ను రేట్ల చ॥మీ ఒక్కింటికి నెలసరి అద్దె విలువలు సంబంధించి ఇందు వెంట ప్రచురించడమైనది. ఈ ఆస్తి పన్ను సవరించిన తుది రేట్లు తేది : 01-04-2014 నుండి అమలులోనికి వచ్చును.